తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
26 ఆగస్టు 2026
సంపుటి 03
సంచిక 317
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh    Epaper: www.tharangalu.in.com


## ప్రపంచ పతక విజేతలకు సీఎం అభినందనలు

- మహిళల డబుల్స్‌లో కాంస్య పతకం సాధించిన గాయత్రి--ట్రీసా
- జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని కలిసిన బ్యాడ్మింటన్ జోడీ
- కోచ్ పుల్లెల గోపీచంద్‌కు ప్రత్యేక అభినందనలు
- తెలంగాణ యువతకు స్ఫూర్తిగా నిలిచిన క్రీడాకారిణులు



హైదరాబాద్, ఆగస్టు 25 ఇటీవల జరిగిన ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించి దేశానికి గౌరవం తీసుకువచ్చిన పుల్లెల గాయత్రి గోపీచంద్, ట్రీసా జాలీలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రపంచ స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి భారత క్రీడా రంగానికి మరో గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.

మంగళవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో గాయత్రి, ట్రీసా జాలీలతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారి విజయాన్ని ప్రశంసిస్తూ పెరుగుదలకు ప్రధాన కారణమని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. గత వారం వరకు రికార్డు స్థాయికి చేరుకున్న పంచదార ధరలు ప్రస్తుతం క్రమంగా దిగివస్తున్నాయి. మహారాష్ట్రతో పాటు ప్రధాన వ్యాపార కేంద్రాల్లో క్వింటాల్‌కు వందల రూపాయల మేర తగ్గుదల నమోదైంది. టోకు మార్కెట్‌లో కిలో ధర సుమారు రూ.62 స్థాయికి చేరుకోగా,



# పంచదార ధరలకు కేంద్రం బ్రేక్

- 15 శాతం పడిపోయిన టోకు ధరలు
- అక్రమ నిల్వలపై ఉక్కుపాదం మోపిన కేంద్రం
- రానున్న రోజుల్లో మరింత తగ్గుదల అంచనా
- వినియోగదారులకు త్వరలోనే తీపి కబురు

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : దేశవ్యాప్తంగా పంచదార ధరల పెరుగుదలపై ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఫలితాలను ఇవ్వడం ప్రారంభించాయి. సుంకం లేకుండా 10 లక్షల టన్నుల ముడి పంచదార దిగుమతులకు అనుమతించడం, నిల్వదారులపై వరుస తనిఖీలు నిర్వహించడం, అక్రమ నిల్వలపై కఠిన చర్యలు చేపట్టడంతో టోకు మార్కెట్‌లో ధరలు కేవలం కొన్ని రోజుల్లోనే దాదాపు 15 శాతం వరకు తగ్గాయి. దేశంలో పంచదార కొరత లేదని ప్రభుత్వం స్పష్టం చేస్తుండగా, కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలే ధరల

➢ మిగతా 2వ పేజిలో..

## ప్రభుత్వ నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

- 22ఏ బాధితుల ఆవేదనపై హరీశ్ రావు ధ్వజం
- మంత్రి పొంగులేటి లక్ష్యంగా తీవ్ర ఆరోపణలు
- 22ఏ జాబితా నుంచి భూములు తొలగించాలని డిమాండ్



హైదరాబాద్, ఆగస్టు 25 (తరంగాలు ప్రతినిధి): రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల సమస్యపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన 22ఏ బాధితుల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానందతో కలిసి పాల్గొన్న ఆయన, ప్రభుత్వ విధానాల వల్ల వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చి వారిని కార్యాలయాల చుట్టూ తిరిగే

➢ మిగతా 2వ పేజిలో..

# మూసీ భూసేకరణకు వేగం పెంచాలి: రేవంత్

- ల్యాండ్ పూలింగ్ విధానానికి రూపకల్పన
- ఫేజ్-2 పనులకు త్వరలో టెండర్లు
- పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాజెక్టులపై దృష్టి
- సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 25 మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు అమలును వేగవంతం చేయడానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ప్రాజెక్టు అమలులో ఎలాంటి జాప్యం లేకుండా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. భూసేకరణ విషయంలో సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువుల్లో లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణలో ల్యాండ్ పూలింగ్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులు, భూ యజమానుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణకు సంబంధించి చట్టబద్ధమైన మార్గదర్శకాలను రూపొందించి భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు రెండో దశ పనులకు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నగరాభివృద్ధి, పర్యావరణ

➢ మిగతా 2వ పేజిలో..



## త్వరలో ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం ప్రారంభం

- పేద మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు
- బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు
- ఆన్‌లైన్ దరఖాస్తులకు సెప్టెంబర్ 15 వరకు గడువు
- అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సూచన

హైదరాబాద్, ఆగస్టు 25 : పేద మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం "ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్

➢ మిగతా 2వ పేజిలో..

## రైతు సంక్షేమమే దేశాభివృద్ధికి పునాది: గవర్నర్

- పసుపు రైతుల ఆదాయం పెంపుపై దృష్టి
- 'సునహరీ మిట్టీ అభియాన్' ప్రారంభం
- సహజ వ్యవసాయం, మార్కెట్ అనుసంధానానికి ప్రోత్సాహం
- నిజామాబాద్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపు



నిజామాబాద్, ఆగస్టు 25: రైతుల సంక్షేమమే దేశాభివృద్ధికి బలమైన పునాదని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. నిజామాబాద్‌లోని జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయంలో పసుపు రైతులను ఉద్దేశించి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పసుపు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ఆధునిక సాంకేతికత, సహజ వ్యవసాయం, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రాసెసింగ్ యూనిట్లు, బలమైన మార్కెట్ అనుసంధానం అవసరమని గవర్నర్ పేర్కొన్నారు. రైతులు నాణ్యమైన ఉత్పత్తులు అందించడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్ల అవసరాలకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా 'సునహరీ మిట్టీ అభియాన్'తో పాటు మార్కెట్ లింకేజ్ కార్యక్రమాన్ని గవర్నర్

➢ మిగతా 2వ పేజిలో..



## డిసెంబర్‌లో రెండో దశ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సన్నాహాలు

- ఎస్ఐఆర్ పూర్తయ్యాక ఎన్నికల ప్రక్రియకు అవకాశం
- ఐదు కార్పొరేషన్లపై ప్రత్యేక దృష్టి
- పెండింగ్ మున్సిపాలిటీలకూ ఎన్నికల నిర్వహణ యోచన

హైదరాబాద్, ఆగస్టు 25 తెలంగాణలో రెండో దశ స్థానిక సంస్థల ఎన్నికలను ఈ ఏడాది డిసెంబర్ నెలలో నిర్వహించే దిశగా ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం

➢ మిగతా 2వ పేజిలో..

## రూ.1.25 కోట్ల గంజాయి స్వాధీనం

- అంతర్‌రాష్ట్ర స్మగ్లర్ అరెస్టు
- 251 కిలోల గంజాయి పట్టుకున్న పోలీసులు
- నాలుగు రాష్ట్రాలకు సరఫరా చేసినట్లు వెల్లడి
- మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపిన పోలీసులు

హనుమకొండ, ఆగస్టు 25 వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దామెర పోలీసులు భారీ గంజాయి రవాణా ముఠాను ఛేదించారు. అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ఓ నిందితుడిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి సుమారు రూ.1.25 కోట్ల విలువైన 251 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఒక ద్విచక్ర వాహనం, రూ.9,000 నగదు, ఒక సెల్‌ఫోన్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పర్యవేక్షణలో దామెర పోలీసులు చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో

➢ మిగతా 2వ పేజిలో..

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
బుధవారం, 26 ఆగస్టు , 2026
GENERAL NEWS


## ఎన్ సీసీ కోర్సును సద్వినియోగం చేసుకోవాలి

**సీకేఎం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోశయ్య**




వరంగల్ ప్రతినిధి, ఆగష్టు25,(తరంగాలు) : డిగ్రీ విద్యార్థులు ఎన్ సీసీ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని సీకేఎం గవర్నమెంట్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోశయ్య అన్నారు. మంగళవారం సి.కె.ఎం కళాశాల ఎన్ సీసి ఆర్మీ పదవ బెటాలియన్ ఆధ్వర్యంలో 2025-2026 ఎన్ సీసీ ప్రవేశాల ఎంపిక జరిగింది. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోశయ్య మాట్లాడుతూ ఎన్ సీసి లో చేరడం వలన దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందుతుందన్నారు.తద్వారా ఉన్నత లక్ష్యాలను చేరడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఎన్ సీసీసి బి మరియు సి సర్టిఫికెట్స్ భవిష్యత్తులో ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలకు సంబంధించినటువంటి ఉద్యోగాలకు మరియు పై చదువులు చదువుకునే వారికి ఈ సర్టిఫికెట్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అందరూ ఎన్ సిసీలో చేరి మీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. ఎన్ సీసీ సర్టిఫికెట్స్ ద్వారా భారత ఆర్మీలో చేరి దేశ సేవ చేయడానికి,ఇతర అన్ని రంగాలకు సంబంధించినటువంటి పోటీ పరీక్షల్లో ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందన్నారు. దాదాపు 105 మంది వరకు ఎన్ సీసీ సెలక్షన్ లో పాల్గొన్నారు. విద్యార్థులకు మొదట ఎత్తు, బరువు, రన్నింగ్, సెట్ అప్స్, పుష్అప్స్ మెడికల్ ఎగ్జామ్ నకు సంబంధించినటువంటివి మరియు రాత పరీక్ష ద్వారా ఎంపిక నిర్వహించారు.

ఈరోజు ఎన్ సిసి లో ఎంపికైనటువంటి బాయ్స్ మరియు గర్ల్స్ కు ప్రిన్సిపల్ పోశయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్నల్ ఎస్ఎస్ రామదురై, కెప్టెన్ డాక్టర్ పూజారి సతీష్ కుమార్, డాక్టర్ ఆయేషా, డాక్టర్ వరప్రసాద్, సూపరిండెంట్ శ్రీనివాస్, జె సి ఓ మారుతి, కమలాకర్, సీనియర్ క్యాడేట్స్ ఈశ్వర్, అఖిలాష్, అనూష, అక్షిత, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురం ప్రజలకు మిలాద్ ఉన్ నబీ పర్వదినం శుభాకాంక్షలు



హన్మకొండ ప్రతినిధి, ఆగస్టు 25,తరంగాలు : ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి కరుణ సోదరభావం మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని గోపాలపురం కంటెస్టెడ్ కార్పొరేటర్ రావుల వెంకట రమేష్ గౌడ్ కోరారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా గోపాలపురం ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రపంచ శాంతి మానవాళి సంక్షేమం కోసం ప్రవక్త మహమ్మద్ ఇచ్చిన సందేశాన్ని ప్రజలు పాటించాలని వెంకట రమేష్ గౌడ్ పేర్కొన్నారు.

# కష్టకాలంలో అండగా.. “ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్”

**అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



రాయపర్తి, ఆగస్టు 26, తరంగాలు : “సేవే పరమో ధర్మం” అనే లక్ష్యంతో బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెండ్లి వెంకన్న, యాకయ్యల తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ తరఫున ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధిత కుటుంబానికి తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, స్థానిక నాయకులు పుల్ల ఎల్లాగౌడ్, దేశబోయిన ఉపేందర్, వీరమనేని సత్యనారాయణ రావు, బోగెల్లి సంపత్ రావు, ఏనబోతుల దేవేందర్, కొత్త నాగిరెడ్డి, కర్ర ప్రవీణ్ రెడ్డి, చౌద దేవేందర్, గుంటుక నాగరాజు, అడ్లూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.25 కోట్ల గంజాయి స్వాధీనం

ముదిగొండ నాగేశ్వర్ రావు (55), పులుకుర్తి గ్రామం, దామెర మండలానికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు అంతర్‌రాష్ట్ర స్థాయిలో గంజాయి కొనుగోలు, విక్రయాలకు పాల్పడుతున్నట్లు కీలక వివరాలు బయటపడ్డాయి.

ప్రాథమిక విచారణలో ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యక్తుల నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన పలువురు వ్యక్తుల ద్వారా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ అక్రమ వ్యాపారాన్ని కొనసాగించినట్లు వెల్లడైంది. నిందితుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా అతని నివాసంలో సోదాలు నిర్వహించిన పోలీసులు 251 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

## పంచదార ధరలకు కేంద్రం బ్రేక్

రానున్న రోజుల్లో మరో రూ.2 నుంచి రూ.3 వరకు తగ్గే అవకాశముందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. కేంద్రం తీసుకున్న చర్యల ప్రభావం మార్కెట్‌పై స్పష్టంగా కనిపిస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు.

ధరల నియంత్రణ కోసం కేంద్ర ప్రభుత్వం వరుస చర్యలు చేపట్టింది. పంచదార డీలర్ల నిల్వలపై పరిమితులు విధించడం, భారీ వినియోగదారుల నిల్వలను నియంత్రించడం, గోదాముల తనిఖీలు నిర్వహించడం, మిల్లుల వద్ద భౌతిక ధృవీకరణ చేపట్టడం వంటి చర్యలతో మార్కెట్‌లోకి సరఫరా పెరిగింది. అంతేకాక దాదాపు పదేళ్ల తర్వాత మొదటిసారిగా 10 లక్షల టన్నుల ముడి పంచదారను సుంకం లేకుండా దిగుమతి చేసుకునేందుకు అనుమతించింది. ప్రస్తుతం దేశంలో పండుగల సీజన్ సమీపిస్తున్నప్పటికీ పంచదార నిల్వలు తగినంతగా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. దేశ అవసరాలకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, కొత్త క్రషింగ్ సీజన్ ప్రారంభమయ్యే వరకు ఎలాంటి కొరత ఉండదని పరిశ్రమ వర్గాలు భరోసా ఇస్తున్నాయి. మార్కెట్‌లో కనిపించిన ధరల పెరుగుదలలో పెద్ద భాగం ఊహాగానాలు, నిల్వల పెంపుదల కారణంగానే జరిగిందని వారు పేర్కొంటున్నారు. అయితే టోకు ధరలు తగ్గినా రిటైల్ మార్కెట్‌లో ఆ ప్రభావం ఇంకా పూర్తిగా కనిపించడం లేదు. అనేక ప్రాంతాల్లో కిలో పంచదార ధర ఇంకా అధిక స్థాయిలోనే కొనసాగుతోంది. గతంలో అధిక ధరలకు కొనుగోలు చేసిన పాత నిల్వలను వ్యాపారులు విక్రయిస్తున్నందున వినియోగదారులకు వెంటనే ప్రయోజనం అందడం లేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. కొత్తగా తక్కువ ధరలకు వచ్చిన సరుకు మార్కెట్‌లోకి చేరిన తర్వాత చిల్లర ధరల్లో కూడా తగ్గుదల కనిపించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కేంద్రం చేపట్టిన చర్యలు కొనసాగితే రాబోయే వారాల్లో పంచదార ధరలు మరింత స్థిరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. పండుగల సీజన్‌కు ముందు ధరలను నియంత్రణలో ఉంచేందుకు ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తుండగా, వినియోగదారులకు కూడా త్వరలోనే తీపి కబురు అందే అవకాశముందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

## రైతు సంక్షేమమే దేశాభివృద్ధికి పునాది: గవర్నర్

ప్రారంభించారు. నేల ఆరోగ్య పరిరక్షణ, సహజ వ్యవసాయ పద్ధతుల ప్రోత్సాహం, అవశేషాలు లేని పసుపు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో విశేష కృషి చేసిన రైతు ఉత్పత్తిదారుల సంస్థలను గవర్నర్ సన్మానించారు. రైతులు సంఘటితంగా పనిచేస్తే మార్కెట్ అవకాశాలను మరింత సమర్థంగా వినియోగించుకోవచ్చని చెప్పారు.భారతీయ పసుపుకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని, దాని మార్కెట్ విస్తరణకు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటించడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్లలో భారత పసుపు మరింత ప్రాధాన్యం పొందుతుందని పేర్కొన్నారు. “అన్నదాత సుఖీభవ” అనే లక్ష్యంతో రైతులు అభివృద్ధి చెందేలా, నేల ఆరోగ్యం పరిరక్షించబడేలా, భారతీయ పసుపు ప్రపంచ మార్కెట్లో మరింత ఉన్నత స్థాయికి చేరేలా అందరూ కలిసి పనిచేయాలని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు.

## త్వరలో ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం ప్రారంభం

పథకం”ను ప్రారంభించింది. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకానికి 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన మహిళలు అర్హులు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక కుటుంబ ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది.దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అర్హులైన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే పథకం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. దరఖాస్తులు పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో స్వీకరించబడతాయి. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టీజీఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. జిల్లాల వారీగా దరఖాస్తుల పరిశీలన అనంతరం అర్హుల ఎంపిక చేపట్టనున్నారు.ఈ పథకానికి దరఖాస్తుల స్వీకరణకు 2026 సెప్టెంబర్ 15ను చివరి తేదీగా నిర్ణయించారు. గడువు ముగిసేలోపు అర్హులైన మహిళలు దరఖాస్తులు సమర్పించాలని అధికారులు సూచించారు. పథకానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం సంబంధిత జిల్లా బీసీ సంక్షేమ అధికారి లేదా బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయాలను సంప్రదించాలని ప్రభుత్వం వెల్లడించింది. మహిళల ఆర్థిక సాధికారతకు ఈ పథకం దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## వన మహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి: మంత్రి సీతక్క

రాష్ట్రవ్యాప్తంగా 86 శాతం లక్ష్యం సాధన
6.18 కోట్ల మొక్కల్లో 5.32 కోట్ల నాటకం పూర్తి
మొక్కల మనుగడపై ప్రత్యేక పర్యవేక్షణకు ఆదేశం
ఉపాధి హామీ, నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం



హైదరాబాద్, ఆగస్టు 25 రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలను సద్వినియోగం చేసుకుంటూ వన మహోత్సవం లక్ష్యాలను పూర్తిచేయడంతో పాటు ఉపాధి హామీ పనులు, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ఆదేశించారు. సచివాలయం నుంచి జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో అమలవుతున్న వివిధ కార్యక్రమాల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఇతర శాఖల కంటే ముందుగానే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమాలను ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 6.18 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటివరకు 5.32 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు వెల్లడించారు. దీంతో మొత్తం లక్ష్యంలో 86 శాతం పూర్తయిందని పేర్కొంటూ మిగిలిన లక్ష్యాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఎండాకాలంలోనే ఉపాధి హామీ కూలీల సహకారంతో మొక్కల నాటకానికి అవసరమైన గుంతలను సిద్ధం చేసినట్లు మంత్రి వివరించారు. వాతావరణ పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ తొలి వర్షాలు ప్రారంభమైన వెంటనే మొక్కల నాటకాన్ని వేగవంతం చేశామని చెప్పారు. ఈ ప్రణాళికాబద్ధ చర్యల వల్ల లక్ష్య సాధనలో గణనీయమైన పురోగతి సాధ్యమైందని పేర్కొన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి మనుగడ కూడా అత్యంత ముఖ్యమని సీతక్క స్పష్టం చేశారు. ఇప్పటికే నాటిన మొక్కలు ఏ మేరకు పెరుగుతున్నాయి, వాటి సంరక్షణ ఎలా జరుగుతోంది అనే అంశాలపై క్షేత్రస్థాయిలో నిరంతర పరిశీలన చేపట్టాలని అధికారులకు సూచించారు. మొక్కల మనుగడ శాతాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వాగులు, వంకలు, రహదారుల ఇరువైపులా, చెరువుల పరిసరాలు, శ్మశాన వాటికలు, పార్కులు, ప్రభుత్వ భూములు వంటి అందుబాటులో ఉన్న ప్రాంతాలను వినియోగించి మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని మంత్రి పేర్కొన్నారు.

## ప్రపంచ పతక విజేతలకు సీఎం అభినందనలు

శుభాకాంక్షలు తెలిపారు. కఠోర శ్రమ, పట్టుదల, క్రమశిక్షణతో ప్రపంచ స్థాయిలో పతకం సాధించడం యువ క్రీడాకారులకు ఆదర్శమని అన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ కూడా పాల్గొన్నారు. భారత బ్యాడ్మింటన్ అభివృద్ధిలో గోపీచంద్ పాత్ర ఎంతో కీలకమని ముఖ్యమంత్రి కొనియాడారు. అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దడంలో ఆయన చేస్తున్న కృషి దేశ క్రీడా రంగానికి గొప్ప ఆస్తిగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రపంచ ఛాంపియన్‌షిప్ వంటి అత్యున్నత వేదికపై పతకం సాధించడం సాధారణ విషయం కాదని సీఎం అన్నారు. గాయత్రి, ట్రీసా ప్రదర్శన భారత మహిళల బ్యాడ్మింటన్‌కు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో విజయాలు సాధించి దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు అవసరమైన శిక్షణ, మౌలిక వసతులు, ప్రోత్సాహకాలు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. క్రీడలను వృత్తిగా ఎంచుకునే యువతకు మరింత అనుకూల వాతావరణం కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీవీ లక్ష్మి పాల్గొన్నారు. ప్రపంచ స్థాయిలో భారత జెండాను రెపరెపలాడించిన గాయత్రి గోపీచంద్, ట్రీసా జాలీల విజయాన్ని అందరూ అభినందించారు. వారి భవిష్యత్తు క్రీడా ప్రస్థానం మరిన్ని విజయాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

పరిస్థితికి నెట్టివేశారని అన్నారు. సమావేశంలో మాట్లాడిన హరీశ్ రావు, వందలాది కాలనీల ప్రతినిధులు, వేలాది మంది బాధితులు తమ సమస్యలను పరిష్కరించాలనే ఆశతో సమావేశానికి హాజరయ్యారని తెలిపారు. భూములను 22ఏ జాబితాలో చేర్చింది ప్రభుత్వమే అయితే, వాటిని తొలగించుకోవడానికి ప్రజలు దరఖాస్తులు చేసుకుంటూ తిరగడం ఎందుకని ప్రశ్నించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్ణయాలు తీసుకుని, తర్వాత బాధ్యతను వారి మీద మోపడం సరికాదని వ్యాఖ్యానించారు.లక్షలాది మంది ఆస్తులను ఒకే నిర్ణయంతో నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిన్నాయని హరీశ్ రావు పేర్కొన్నారు. భూములపై హక్కులు ఉన్నప్పటికీ వాటిని విక్రయించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో ఆస్తుల విలువలు తగ్గిపోయి, అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం పొందలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై కూడా హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. భూములను 22ఏ జాబితాలో చేర్చడం వెనుక కమిషన్ల రాజకీయాలు ఉన్నాయనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రజల జీవితాలు అస్తవ్యస్తమవుతున్నాయని, దీనికి బాధ్యత వహించాల్సింది అధికార యంత్రాంగమేనని అన్నారు. 22ఏ జాబితాలో భూములు ఉండటంతో అనేక కుటుంబాల సామాజిక, ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటున్నాయని ఆయన పేర్కొన్నారు. పిల్లల పెళ్లిళ్లు జరపడానికి, వైద్య అవసరాల కోసం రుణాలు పొందడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. బ్యాంకులు సైతం ఆస్తులను తాకట్టు స్వీకరించకపోవడంతో బాధితులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 22ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ప్రజలతో మళ్లీ దరఖాస్తులు పెట్టించకుండా, ప్రభుత్వమే సమగ్ర సమీక్ష నిర్వహించి అర్హుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరారు. ప్రజల ఆస్తి హక్కులను కాపాడడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని, ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే బాధితుల తరఫున పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## మూసీ భూసేకరణకు వేగం పెంచాలి: రేవంత్

పరిరక్షణ, నది సుందరీకరణ లక్ష్యాలతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు రాష్ట్ర ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల్లో ఒకటిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రెండో దశ పనులు ప్రారంభమైతే మూసీ పరివాహక ప్రాంతాల అభివృద్ధి మరింత వేగం అందుకుంటుందని అధికారులు సమావేశంలో వివరించారు. మూసీ రివర్‌ఫ్రంట్ పరిధిలో చేపట్టబోయే వివిధ ప్రాజెక్టులకు అవసరమైన ఆర్థిక వనరుల సమీకరణపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. తక్కువ వడ్డీ రుణాలను పొందేందుకు మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే అభివృద్ధి పనుల కోసం టీడీఆర్‌ల జారీ ప్రక్రియను క్రమం తప్పకుండా సమీక్షిస్తూ ప్రతి వారం పురోగతిని పరిశీలించాలని ఆదేశించారు. ప్రాజెక్టుల అమలులో పారదర్శకత, వేగం రెండూ సమానంగా ఉండాలని పేర్కొన్నారు.గండిపేట మంచిరేవుల సమీపంలో నిర్మించనున్న ఓంకారేశ్వరస్వామి ఆలయానికి వెంటనే టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆధ్యాత్మిక, పర్యాటక రంగాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొన్నారు. అదే విధంగా కొత్వాల్‌గూడ బర్డ్స్ పార్క్‌ను రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పర్యాటకులను ఆకర్షించేలా అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. మూసీ పునరుజ్జీవన కార్యక్రమం హైదరాబాద్ నగర భవిష్యత్తును మార్చే కీలక ప్రాజెక్టుగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నది పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత, నగర సుందరీకరణ, పర్యాటకాభివృద్ధి లక్ష్యాలను ఒకే వేదికపై సాధించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్లు, మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొని ప్రాజెక్టు అమలుకు సంబంధించిన అంశాలపై చర్చించారు.

## డిసెంబర్‌లో రెండో దశ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సన్నాహాలు

కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పూర్తయిన వెంటనే ఎన్నికల షెడ్యూల్‌పై నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికార వర్గాల్లో జరుగుతున్న చర్చల ప్రకారం డిసెంబర్‌లో కీలక పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే అంశం పరిశీలనలో ఉంది. ఈ దశలో సైబరాబాద్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్, వరంగల్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 2026లో జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కొన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను వాయిదా వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయా సంస్థల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది.హైదరాబాద్ మహానగర పునర్వ్యవస్థీకరణ తర్వాత ఏర్పాటైన సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లకు ఇప్పటివరకు ప్రజాప్రతినిధుల ఎన్నికలు జరగలేదు. దీంతో ఈ రెండు కొత్త కార్పొరేషన్లకు తొలి ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీలతో పాటు ప్రజల్లోనూ ఆసక్తి నెలకొంది.

## అనారోగ్యంతో బాధపడుతున్న సహచరుడికి పూర్వ విద్యార్థుల ఆపన్నహస్తం



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి ఆగస్టు 25 తరంగాలు** వలిగొండ మండల పరిధిలోనివేములకొండ గ్రామంలో మంగళవారం 2000--2001 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ సహచరుడు కందుకూరి రాజు అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న విషయం తెలుసుకుని మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించారు.పదో తరగతి పూర్వ విద్యార్థులందరూ కలిసి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని సేకరించి,ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్, బోధ్రబోయిన దయాకర్, కాడిగళ్ల కుమార్ చేతుల మీదుగా కందుకూరి రాజు,కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.తమతో కలిసి చదువుకున్న మిత్రుడు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని, అతనికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు తెలిపారు.ఆపద సమయంలో తోటి మిత్రుడికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులను పలువురు అభినందించారు.

## ఆగస్టు 27న మహాధర్నా ఏర్పాట్లు

**ఏర్పాట్లు పరిశీలించిన టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి,బృందం**



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో : ఆగస్టు 27వ తేదీన ఖమ్మం జిల్లా కలెక్టరేట్ (ఐ డి ఓ సి) ఎదుట నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమం నిర్వహించనున్న ప్రదేశాన్ని, స్టేజీ ఏర్పాట్లను ఒక సైన్యం జేఏసీ నాయకులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, పిఎన్జీవోస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జడ్.ఎస్. జయపాల్, జిల్లా నాయకులు ఎర్రా రమేష్,తాళ్లూరి శ్రీకాంత్,ఏలూరి కోనార్ తదితరులు పాల్గొని ధర్నా ఏర్పాట్లను పరిశీలించారు.మహాధర్నాకు ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్,కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.
వనమహోత్సవం కింద నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.




## తాజుద్దీన్ బాబాయ్ ఇకలేరు

**ఖమ్మం నగర మాజీ బిఆర్ఎస్ అధ్యక్షులు పగడాల నాగరాజు**



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో : పొద్దున్నే నిద్రలేచిన వెంటనే ఫోన్ చూడగా 100కు పైగా మిస్డ్ కాల్స్... ఫోన్ సైలెంట్‌లో ఉండటంతో ఏమి జరిగిందో అర్థం కాలేదు. వెంటనే ఒకరికి ఫోన్ చేయగా"తాజ్ భాయ్ ఇక లేరు"అనే నమ్మలేని నిజాన్ని వినాల్సి వచ్చింది. ఆ ఒక్క మాట నా గుండెను ముక్కలు చేసింది. తాజుద్దీన్ నాకు కేవలం పార్టీ సహచరుడు కాదు... నా మంచి స్నేహితుడు,ఆప్తుడు, ఆత్మీయుడు. ఎన్నో సందర్భాల్లో నాతో కలిసి నడిచిన వ్యక్తి. ఎలాంటి సమయంలోనైనా ఆప్యాయంగా పలకరించే బాబాయ్ ఇక లేరనే విషయాన్ని జీర్ణించుకోవడం చాలా కష్టంగా ఉంది.బిఆర్ఎస్ ముస్లిం మైనారిటీ జిల్లా మాజీ అధ్యక్షులుగా పార్టీకి, ముస్లిం సమాజానికి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివి. బాబాయ్ అకాల మరణం పార్టీకి మాత్రమే కాదు, నాకు వ్యక్తిగతంగా కూడా తీరని లోటుగా మిగిల్చింది.తాజ్ భాయ్... మీరు లేరనే నిజాన్ని మనసు అంగీకరించడం లేదు. మీ జ్ఞాపకాలు మాత్రం ఎప్పటికీ నాతోనే ఉంటాయి. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ అపారమైన దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ఆ భగవంతుడు వారి కుటుంబానికి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.తాజుద్దీన్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను.



# పలు గ్రామాలను సందర్శించిన ఎంపీడీవో





యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి ఆగస్టు 25 తెలంగాణ వలిగొండ మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి అర్రూర్ గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులను కలిసి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు.గ్రామంలోని పారిశుధ్య పరిస్థితులను, మొక్కల పెంపకం పనులను పరిశీలించారు. అలాగే గ్రామంలోని గుడిసె నివాసులను గుర్తించి,అర్హులైన వారు గృహ నిర్మాణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకునేలాసూచించారు.ఈ తనిఖీలో ఏఈ హౌసింగ్ అశోక్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.అనంతరం లోతుకుంట గ్రామంలోని హాస్టల్‌ను ఎంపీడీవో తనిఖీ చేసి సమస్యలను గుర్తించారు. వెంటనే ఏఈఈ పీఆర్, కాంట్రాక్టర్‌ను హాస్టల్‌కు పిలిపించి సమస్యలను పరిష్కరించాలని, పనులను నాణ్యతతో, కచ్చితత్వంతో పూర్తి చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు భోజనం వడ్డించారు, వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలించారు.విద్యార్థుల సమస్యలను కూడా అడిగి తెలుసుకుని, వారికి అవసరమైన సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడంలో ఎలాంటి లోటుపాట్లుఉండకూడదని అధికారులకు సూచించారు.లోతుకుంట గ్రామంలోని గుడిసె నివాసులను కూడా గుర్తించి,ఇళ్ల నిర్మాణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.వనమహోత్సవంలో భాగంగా లోతుకుంట గ్రామంలో 1,000 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి.రాములు,ఉప సర్పంచ్,ఎంపీవో వై. ప్రేమలత,ఏపీవో పరుశు రాములు,ఏఈ హౌసింగ్ అశోక్,వార్డు సభ్యులు,ఏఎన్ఎం, గ్రామ పంచాయతీ కార్యదర్శి క్రాంతి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.గ్రామాల అభివృద్ధి,గృహ నిర్మాణం,పారిశుధ్యం, హాస్టల్ వసతులు, పచ్చదనం పెంపునకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో సూచించారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి..సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి..



**తొర్రూర్ తరంగాలు న్యూస్...**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని అమ్మాపురం గ్రామ సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 75వ వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మొక్కలు జీవకోటికి ప్రాణాధారమని ప్రస్తుత ఎలినోవా పరిస్థితులను ఎదుర్కొనడం కొరకు గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని తద్వారా వర్షాలు కురుస్తాయని వారు తెలిపారు. గ్రామంలోని ఇంటి పరిసరాల్లో కూడా ఎక్కువ మొత్తంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఇంటి యజమాని పై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విశాల్, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్,ఫీల్డ్ అసిస్టెంట్ గూడెల్లి యాకన్న ,వార్డు సభ్యులు రజిత,చైతన్య, యాకమ్మ, సునీత, బూబ సురేష్ మాజీ సర్పంచ్ తమ్మెర వీరభద్రరావు, మాజీ ఎంపీటీసీ డొనుక ఉప్పలయ్య, గ్రామ పెద్దలు, వి బి జి రామ్ జి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## షాపెల్లి గ్రామాన్ని దత్తాత తీసుకున్న బాలవికాస ఫాండెషన్



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగష్టు 25,(తరంగాలు)**:మండలం లోని షాపల్లి గ్రామంలో సర్పంచ్ తాళ్ల పెల్లి సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన బాలవికాస ఫౌండేషన్ వారిచే గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో బాళవికాస ఫౌండేషన్ వారు షా పెల్లి గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగింది . అదేవిధంగా ఆరోగ్య కమిటీ విద్యా కమిటీ వైద్య కమిటీ శానిటేషన్ కమిటీ నీటి కమిటీ మద్యపాన నిషేధ కమిటీ మహిళా కమిటీ సభ్యులను ఎన్నుకొని ప్రతి కమిటీకి ఒక వార్డ్ నెంబర్ను నియమించడం జరిగింది . సర్పంచ్ మాట్లాడుతూ బాలవికాస ఫౌండేషన్ వారు తమ గ్రామాన్ని దత్తత తీసుకోవడం ద్వారా వారి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మమతా రాజు, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి చలపతి, బాలవికాస ఫౌండేషన్ వసంత,రాజ్ కుమార్, రాకేష్, వినయ్, వివిధ పార్టీ నాయకులు, పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## విద్యార్థిపై కర్కశత్వం

- ఆర్యభట్ట స్కూల్ వార్డెన్, యాజమాన్యంపై కేసు
- తండ్రి ఫిర్యాదుతో పోలీసుల చర్యలు
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హిమాంశు




తొర్రూర్ తరంగాలు న్యూస్ ...
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆర్యభట్ట స్కూల్ విద్యార్థి పట్ల పాఠశాల వార్డెన్, యాజమాన్యం కర్కశంగా వ్యవహరించినట్లు వచ్చిన ఆరోపణలపై పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యార్థి తండ్రి రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్యభట్ట పాఠశాల వార్డెన్, యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.విద్యార్థి హిమాంశు పట్ల పాఠశాలలో చోటుచేసుకున్న ఘటనపై అతని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ కుమారుడి పట్ల పాఠశాల సిబ్బంది, యాజమాన్యం వ్యవహరించిన తీరుపై ఫిర్యాదులో పలు అంశాలను పేర్కొన్నట్లు సమాచారం. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు అందులోని ఆరోపణల ఆధారంగా కేసు నమోదు చేసి ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ : ఘటన అనంతరం విద్యార్థి హిమాంశు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యుల పర్యవేక్షణలో అతని ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తున్నారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి, చికిత్సకు సంబంధించిన వివరాలను పోలీసులు కూడా తెలుసుకుంటున్నట్లు సమాచారం.సమగ్ర దర్యాప్తు : ఈ ఘటనకు అసలు కారణాలు ఏమిటి...? విద్యార్థిపై ఎలాంటి పరిస్థితుల్లో కర్కశత్వం ప్రదర్శించారనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటన జరిగిన సమయంలో అక్కడ ఉన్న వ్యక్తులు, పాఠశాల సిబ్బంది తదితరుల నుంచి వివరాలు సేకరించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు.అవసరమైన ఆధారాలు, వాంగ్మూలాలను నమోదు చేసి కేసు దర్యాప్తును ముందుకు తీసుకెళ్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలు దర్యాప్తులో నిర్ధారణ కావాల్సి ఉందని, అన్ని కోణాల్లో విచారణ జరిపిన అనంతరం బాధ్యుల పాత్రపై స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత ఆధారాల

## వన మహోత్సవం లో పాల్గొని మొక్కలు నాటిన- ఏఎంసి వైస్ చైర్మన్ -శాఖమూరి హరిబాబు, పిఏసిఎస్ చైర్మన్ -వల్లె శ్రీనివాస్ యాదవ్

**నర్సంపేట ప్రతినిధి, ఆగస్టు:25(తరంగాలు)**
ఖానాపురం మండలం లోని మంగళవారి పేట సొసైటీ గోదాం ఆవరణలో మరియు వివిధ గ్రామాలలో వన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా నర్సంపేట ఏఎంసి వైస్ చైర్మన్ ఖానాపూర్ మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు శాఖమూరి హరిబాబు, మరియు పిఏసిఎస్ చైర్మన్ వల్లె శ్రీనివాస్ యాదవ్ మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నంగునూరి రమేష్ , బుధరావుపేట సర్పంచ్ రాణి గోవర్ధన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ మోడం ఎల్లగౌడ్, ఎన్ ఎస్ యు అధ్యక్షుడు అనిల్ నాయక్, సొసైటీ సీఈవో ఆంజనేయులు మంగళవారి పేట మాజీ ఎంపిటిసి పూలు సింగ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.



# 22- ఎ బాధితులకు కోసం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సమావేశం

**-సమావేశానికి ముఖ్య అతిథిగా హరీష్ రావు**



కుత్బుల్లాపూర్ ఆగస్టు 25,తరంగాలు
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని భూములను అకారణంగా 22–ఎ నిషేధిత జాబితాలో చేర్చిన అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపి, అర్హులైన భూ యజమానుల భూములను 22–ఎ జాబితా నుంచి తొలగించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు డిమాండ్ చేశారు.మంగళవారం షాపూర్‌నగర్‌లోని ఎం.జే. గార్డెన్స్‌లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 22–ఎ బాధితుల సమస్యలపై బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి హరీష్ రావు , ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, గోరేటి వెంకన్న , ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి , మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ.... తెలంగాణలో 22–ఎ సమస్య కేవలం రిజిస్ట్రేషన్ సమస్య కాదు.. వేలాది మంది భూ యజమానుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్య అని అన్నారు.ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించిన డబ్బుతో భూములు కొనుగోలు చేసి, చట్టబద్ధమైన పత్రాలు, పట్టాలు కలిగి ఉండి, పన్నులు చెల్లిస్తున్న ప్రజల భూములను ఒక్కసారిగా 22–ఎ జాబితాలో చేర్చడం వల్ల వారు తమ భూములను అమ్ముకోలేక, రిజిస్ట్రేషన్ చేసుకోలేక, బ్యాంకు రుణాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు."22–ఎ అంటే కేవలం ఒక నంబర్ కాదు.. ఒక కుటుంబం భవిష్యత్తుపై పడే తాళం!"
ఒక కుటుంబం తన భూమిని అమ్మి పిల్లల చదువుకు ఖర్చు చేయవచ్చు, కూతురి వివాహం చేయవచ్చు, వ్యాపారం ప్రారంభించవచ్చు, అనారోగ్య సమయంలో వైద్య ఖర్చులు భరించవచ్చు, ఇల్లు నిర్మించుకోవచ్చని హరీష్ రావు పేర్కొన్నారు."ప్రజల భూములను నిషేధిస్తే.. ప్రజలు నిన్ను నిషేధిస్తారు" అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిరాలి. 22–ఎ అంశంపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని, తప్పు చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. "భూభారతి సాక్షిగా ఈ అక్రమాలు జరుగుతున్నాయి. 2023 డిసెంబర్ నుంచి 22–ఎ జాబితాలో చేర్చిన, తొలగించిన సర్వే నంబర్లపై పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలి" అని ఆయన అన్నారు.
తప్పు చేయలేదని ప్రభుత్వం చెబుతున్నట్లయితే, సంబంధిత శాఖ బాధ్యత వహిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని వెం "రేవంత్ రెడ్డి .. మీ తప్పు లేకపోతే వెంటనే పొంగులేటిని బర్తరఫ్ చేయండి" అని హరీష్ రావు సవాల్ చేశారు."మీకు రియల్ ఎస్టేట్ తెలుసు అంటే.. మాకు పోరాటాలు తెలుసు... ప్రజల పక్షాన ఎలా పోరాడాలో మాకు తెలుసు" అని హరీష్ రావు స్పష్టం చేశారు. 22–ఎ బాధితుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు."సెప్టెంబర్ 7వ తేదీలోగా లక్షలాది మందితో అసెంబ్లీని ముట్టడిస్తాం. అసెంబ్లీలో కొట్లాడుతాం.. బయట బీఆర్ఎస్ శ్రేణులు పోరాడుతాయి. ప్రజలకు కంటికి రెప్పలా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది" అని హరీష్ రావు అన్నారు."రేపు బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బాధ్యులను గుర్తించి శిక్షిస్తాం" అని ఆయన స్పష్టం చేశారు."ప్రజల భూములపై కన్నేస్తే సహించేది లేదు..ప్రజల హక్కులను హరిస్తే పోరాటం ఆపేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, రాఘవేంద్ర కాలనీ అధ్యక్షులు కుంట సిద్దిరాములు,మహిళా నాయకురాల్లు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భుజంలో తగ్గని నొప్పి చెయ్యి కదలికలు తగ్గితే నిర్లక్ష్యం చేయొద్దు

- మలక్పేట్ యశోద హాస్పిటల్
- ఆర్థోస్కోపిక్ రొటేటర్ కఫ్ రిపేర్ సర్ అక్రోమియల్ డీకంప్రెషన్ ం ఎంజీహెచ్ఎల్ ఙ ఐజీహెచ్ఎల్ క్యాప్సులర్ రిలీజ్తో డబుల్ రో రిపేర్ విజయవంతం




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** ఖమ్మం యశోద మెడికల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ మలక్సేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ , స్పోర్ట్స్ ఇంజ్యూరీస్ ఙ ఆర్థోస్కోపీ సర్జన్ డాక్టర్ కృష్ణ సుబ్రహ్మణ్యం , డాక్టర్ ఈ.నరేష్ మాట్లాడుతూ... భుజంలో నొప్పి వస్తే వయసు ప్రభావమో ,ఎక్కువగా పనిచేయడం వల్లనో లేదా సాధారణ కండరాల నొప్పిగానో భావించి చాలామంది నిర్లక్ష్యం చేస్తుంటారు . అయితే నొప్పి తగ్గకుండా కొనసాగుతూ చెయ్యి పైకి ఎత్తడం లేదా కదిలించడం కష్టంగా మారితే అది రొటేటర్ కఫ్ టియర్ కావచ్చు,భుజం కీలును స్థిరంగా ఉంచడంతో పాటు చెయ్యి కదలికలకు సహాయపడే టెండన్లు చీలిపోవడాన్ని రొటేటర్ కఫ్ టియర్ అంటారు .దీనికి సకాలంలో చికిత్స అందిందకపోతే చీలిక మరింత పెరిగి నొప్పి ,బలహీనత , భుజం కదలికలు తగ్గిపోవడంతో పాటు రోజువారీ పనులు చేసుకోవడం కూడా కష్టంగా మారవచ్చు . సకాలంలో ఆర్థోపెడిక్ నిపుణులను సంప్రదించి అత్యాదునిక ఆర్థోస్కోపిక్ చికిత్స తీసుకోవడం ద్వారా దెబ్బతిన్న టెండన్ను సరిచేసి భుజం పనితీరును పునరుద్ధరించవచ్చు .ఇటువంటి సమస్యతో బాధపడుతున్న ఖమ్మంకు చెందిన 57 ఏళ్ల పులిచింతల బాశమ్మకు మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆర్థోపెడిక్ వైద్యబృందం విజయవంతంగా చికిత్స అందించింది . పేషంట్ కొంతకాలంగా కుడి భుజంలో నిరంతర నొప్పితో పాటు చెయ్యి కదలికలు తగ్గిపోవడంతో బాధపడుతున్నారు .సమగ్ర వైద్య పరీక్షలు ,అవసరమైన పరిశోధనల అనంతరం పేషంట్ కుడి భుజంలో రొటేటర్ అఫ్ టియర్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు . టెండన్ చీలిక స్వభావంతో పాటు భుజం కదలికలు పరిమితం కావడాన్ని పరిగణనలోకి తీసుకుని , దెబ్బతిన్న రొటేటర్ కప్ను సరిచేసి భుజం కదలికలను మెరుగుపరిచేందుకు అత్యాధునిక ఆర్థోస్కోపిక్ రిపేర్ చేయాలని వైద్యబృందం నిర్ణయించింది . రొటేటర్ కఫ్ రిపేర్ తర్వాత విజయవంతంగా కోలుకోవడం . ప్రణాళికాబద్ధమైన పునరావాసం కూడా అంతే కీలకం . ప్రారంభ దశలో భుజాన్ని తగిన విధంగా స్థిరంగా ఉంచడం , ఆ తర్వాత నిపుణుల పర్యవేక్షణలో క్రమంగా కదలికల వ్యాయామాలు ,ఫిజియోథెరపీ చేయడం ద్వారా భుజం కదలికలు , పనితీరును తిరిగి పొందవచ్చు అని అన్నారు .ఈ కార్యక్రమంలో మేనేజర్ సందీప్ ,నాగార్జున , జాన్ బాబు , అసిస్టెంట్ మేనేజర్ రాజేష్ యశోద మెడికల్ సెంటర్ పేషెంట్ భాషమ్మ , అటెండర్ బిందు పాల్గొన్నారు.

# ఈ సంవత్సరం పత్తి కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు





**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ -ఆగస్టు 25, తరంగాలు:**
మంగళవారం తన చాంబర్లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో 2026- 27 సంవత్సరం పత్తి మద్దతు ధర, సేకరణ పై ముందస్తు సమావేశం నిర్వహించారు.ఈ సంవత్సరం ప్రభుత్వం పత్తి మద్దతు ధరను క్వింటాలుకు 8100/- నుండి 8867/- రూపాయలకు పెంచిందని, గత సంవత్సరంతో పోలిస్తే ఇది 557/- రూపాయలు అధికమని కలెక్టర్ తెలిపారు. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వల్ల జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం 6% పెరిగిందని, రెండు లక్షల 40 వేల హెక్టార్లలో రైతులు పత్తి పండిస్తున్నారని, సుమారు 14 లక్షల క్వింటాళ్ల పత్తి మార్కెట్ కి వచ్చే అవకాశం ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పత్తి కొనుగోలుకు గాను జిల్లాలో 31 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని, అక్టోబర్ లో పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యే అవకాశం ఉందని కలెక్టర్ వెల్లడించారు. పత్తి సేకరణలో గత సంవత్సరం ఏర్పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, పత్తికి మద్దతు ధర పొందేందుకు వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా రైతులకు విస్తృత ప్రచారం కల్పించాలని, ముందుగా క్రాప్ బుకింగ్ సమయంలోనే జాగ్రత్తలు తీసుకోవాలని, పత్తి పంట క్రాప్ బుకింగ్ ముందుగా పూర్తి చేయాలని, పత్తిని పండించిన రైతు పత్తిని అమ్ముకునేందుకు స్లాట్ ఎలా బుక్ చేసుకోవాలో ముందు నుండే అవగాహన కల్పించాలని, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ను ఆదేశించారు. ప్రభుత్వం పత్తికి ప్రకటించిన మద్దతు ధర 8867/-రూపాయలు పొందేందుకు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు, ఇతర అధికారులు పెద్ద ఎత్తున రైతులకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా తేమశాతం 8 నుండి 12 మధ్యలో ఉండాలని, అలాగే ఎలాంటి దుమ్ము లేకుండా కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలని, కపస్ కిసాన్ యాప్ ద్వారా మాత్రమే పత్తి కొనుగోలుకు అవకాశం ఉందని, 8 రోజుల ముందు స్లాట్ బుక్ చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, అయితే ప్రైవేటు జిన్నింగ్ మిల్లులు ద్వారా పత్తి కొనుగోలు చేస్తే మద్దతు ధరను మించి కొనుగోలు చేసే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు. పత్తి కొనుగోలులో రైతులను ఎట్టి పరిస్థితులలో వ్యాపారులు మోసం చేయకూడదని, నాణ్యత ప్రమాణాలు ఉన్నప్పటికీ లేనట్లుగా చూపించి ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పత్తి కొనుగోళ్ల సమయంలో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందిని కూడా నియమిస్తామని, సిసిఐ తో పాటు, మార్కెటింగ్ ఇతర అధికారులు పత్తి రైతుల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్ కోరారు. గత సంవత్సరం జిల్లాలోని జిన్నింగ్ మిల్లులకు కాకుండా వరంగల్, జనగాం జిన్నింగ్ మిల్లులకు ఎక్కువగా పత్తిని కేటాయించడం వల్ల జిల్లా రైతులు ట్రాన్స్పోర్ట్ చార్జీలు ఎక్కువగా భరించాల్సి వచ్చిందని, జినింగ్ మిల్లుల అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఈ సంవత్సరం ముందుగా జిల్లాలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు పత్తిని కేటాయించిన తర్వాతే ఇతర జిల్లాల కేటాయించేలా ప్రభుత్వానికి ప్రతిపాదించాలని సమావేశం తీర్మానించింది. దేవరకొండ, నకిరేకల్, మునుగోడు తదితర ప్రాంతాల నుండి పత్తి ఎక్కువగా వస్తున్నందున ప్రత్తి కొనుగోళ్ల సమయంలో ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ,త్వరగా ప్రత్తిని కొనుగోలు చేసే విధంగా అవసరమైన సహకారం అందించాలని అడిషనల్ ఎస్పీ రమేష్ తో కలెక్టర్ కోరారు. మిల్లుల వద్ద ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరగా కొనుగోలు చేసే విధంగా పత్తి నాణ్యత ప్రమాణాలపై పతి రైతులకు అవగాహన కల్పించాలని, అలాగే పత్తి అమ్మిన రైతులకు సకాలంలో చెల్లింపులు చేసేలా ఎఫ్ సి ఐ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి బేళ్ళ తేమశాతం ఎలా తెలుసుకోవాలో రైతులకు అవగాహన కల్పించాలని, ప్రతి జిన్నింగ్ మిల్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పత్తి నాణ్యత ప్రమాణాలు, స్లాట్ బుకింగ్ ,తదితర అంశాలపై స్థానిక మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు.

రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,సి సి ఐ అసిస్టెంట్ మేనేజర్ దిలీప్ అగర్వాల్, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, పత్తి కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్‌లు, పత్తి మార్కెట్ సెక్రటరీలు, సంబంధిత శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జనరల్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, పత్తి మిల్లుల ఓనర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

జారీ చేసిన వారు సహాయ సంచాలకులు ,సమాచార శాఖ నల్గొండ.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 25, (తరంగాలు),**ఆగష్టు 21 వ తారీఖున జనగామ జిల్లా కేంద్రంలోని దర్మకంచ మినీ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ సెలక్షన్స్ లో జాఫర్గడ్ మోడల్ స్కూల్ విద్యార్థులు టి.విజయ్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం 1000మి రన్నింగ్, టి.చరణ్ బైపిసి ద్వితీయ సంవత్సరం 400మి రన్నింగ్ మంచి ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సెలెక్ట్ అయ్యారని జఫర్గడ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కె శ్రీకాంత్ తెలిపారు.ఈనెల 26ఙ27 తేదీల లో హనుమకొండ జిల్లా లోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం లో జరగబోయే జూనియర్ లెవెల్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారు. విద్యార్థుల ఎంపిక పట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీకాంత్,పిఈటిలు బి రాజు, ఏ శ్రీనాథ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులని అభినందించారు.

# ఉచిత నోట్ బుక్స్ పంపిణి



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి ఆగస్టు 25 తరంగాలు**
మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలను యాదాద్రి భువనగిరి జిల్లా నోడల్ అధికారి బి.సురేష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని,గంజాయి, మద్యము,సెల్ఫోన్ బైక్ రైడింగ్,మొదలగు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా, చదువుపై శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నోట్ బుక్స్ ను కళాశాలలోని ప్రతి విద్యార్థికి 12 ఉచిత నోటు బుక్స్ పంపిణీ చేశారు.ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్.నరేందర్ రెడ్డి అధ్యాపకులు పరశురాములు,గణేష్, వెంకట చారి మురళి భిక్షం సురేష్ కృష్ణ స్వప్న, మృదుల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# వనమహోత్సవం కింద నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు..






**నల్గొండ- ఆగస్టు 25,తరంగాలు :**

వన మహోత్సవంలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, గుండ్లపల్లి గ్రామంలో రహదారికిరువైపులా 800 మొక్కలు నాటగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం కింద జిల్లాలో ఈ సంవత్సరం 57 లక్షల 70000 మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, ఇప్పటివరకు దాదాపు 60 శాతం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేశామని,తక్కిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంగళవారం వనమహోత్సవం కింద రాష్ట్రవ్యాప్తంగా సామూహికంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ,ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామపంచాయతీలలో మొక్కలు నాటడం జరుగుతున్నదని, అన్ని ప్రభుత్వ సంస్థలు,ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, స్థలం ఉన్న ప్రతి చోట మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో అక్కడక్కడ తుంపర వర్షాలు కురుస్తున్నందున దీన్ని సద్వినియోగం చేసుకొని మొక్కలు నాటాలని, జిల్లాకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని సాధించాలని చెప్పారు. నాటిన ప్రతి మొక్కకు నిరంతరం నీరందించాలని, ఇందుకు గ్రామపంచాయతీ ట్రాక్టర్లను వినియోగించుకోవాలని,అవసరమైతే విబిజీరామ్ జీ కింద వాచర్ ను ఏర్పాటు చేసుకోవాలని, మొక్కలకు నీరు అందించేందుకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను వినియోగించుకోవాలని చెప్పారు.గ్రామ సర్పంచ్ వి. రమేష్,డి ఎఫ్ ఓ రాజశేఖర్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి , జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్,ఫారెస్ట్ రేంజ్ అధికారి రవీందర్, ఉపసర్పంచ్ జే .కే .సతీష్,మాజీ జెడ్పిటిసిలు, గుమ్మల మోహన్ రెడ్డి ,వంగురు లక్ష్మయ్య, కోదండపూర్ సర్పంచ్ రాణి వెంకన్న, ఎంపీడీవో యాకూబ్, తదితరులు ఉన్నారు.

జారీ చేసినవారు సహాయ సంచాలకులు,సమాచార శాఖ నల్గొండ.

## మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా వలిగొండలో పీస్ కమిటీ సమావేశం



యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి ఆగస్ట్ 25 తరంగాలు మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని వలిగొండ మండలంలోని హిందూ,ముస్లిం మతపెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు శాంతి కమిటీ సభ్యులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎం. రవి,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,రామన్నపేట హాజరై, మిలాద్ ఉన్ నబీ పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సోదరభావం,పరస్పర గౌరవం మరియు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మతపెద్దలు మరియు ప్రజలను కోరారు. పండుగ సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడకుండా,పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు.అలాగే ప్రజలందరూ మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.ఈ పీస్ కమిటీ సమావేశాన్ని వలిగొండ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఏ. శ్రీకాంత్ రెడ్డి,ఎస్ ఐ పి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో హిందూ, ముస్లిం మతపెద్దలు మరియు సంబంధిత శాంతి కమిటీ సభ్యులు పాల్గొని పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు

## మొక్కలు నాటుదాం భవిష్యత్తుని కాపాడుదాం

- బాలాజీ నగర్ పంచాయ తీలో వన మహోత్సవ కార్య క్రమం






ఇల్లందు ప్రతినిధి, ఆగస్ట్ 25,( తరంగాలు): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువం టి వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా ఇల్లందు మండలం బాలాజీ నగర్ పంచాయతీ పరదిలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా బాలాజీ నగర్ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ, మొక్కలు నాటడమే కాదు నాటిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత అందరి పై ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కల్తీ రాజు, వార్డు మెంబర్ వేమూరి వెంకట్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వర్గాల హక్కుల కోసం జీవితకాలం పోరాడిన వ్యక్తి బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్





- మండల్ జయంతి వేడుకలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్

**ఇల్లందు ప్రతినిధి, ఆగస్టు 25, ( తరంగాలు):** బీసీ,ఎస్సి, ఎస్టీ వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం పోరాడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 27% రిజర్వేషన్ సాధించి పెట్టిన వ్యక్తి బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ కి గౌరవ సూచికంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారతరత్న బిరుదు ఇచ్చి, వారి జయంతిని అధికారికంగా నిర్వహించాలని డిసిసిబి డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో బిందేశ్వర ప్రసాద్ మండల్ యాదవ్ 108వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ, బిందె శ్వర ప్రసాద మండల్ యాదవ్ బీహార్ లోని అత్యంత ధనిక యాదవ జమీందారీ కుటుం బంలో 1918 ఆగస్టు 25న జన్మించా రని, జమీందారీ కుటుంబంలో పుట్టినప్పటికీ సోషలిస్టు భావాలతో నాటి అగ్రకుల భావాలను వ్యతిరే కించి, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, అధికార పార్టీలో ఎంపీగా ఉన్నప్పటికీ, బీసీల కోసం ప్రతిపక్ష పాత్ర పోషించి పోరాడారని అన్నారు. బీహార్ రాష్ట్రానికి 7వ ముఖ్యమంత్రి గా పనిచేసి, అనేక విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని, ఆ తర్వాత అధికార పార్టీలో కేంద్ర మంత్రిగా పనిచేసి దేశం మొత్తం నలుమూలల పర్యటించి బలహీనవర్గాలు అనుభవిస్తు న్న దుస్థితి చూసి, కలత చెంది 42 శాతం రిజర్వేషన్ ఇవ్వా లని నివేదిక అందజేయడం జరిగిందని తెలిపారు. 1965 లో తన నియోజకవర్గంలోని పామా అనే గ్రామంలో దళితులపై బలహీనవర్గాలపై పోలీసులు భూస్వాములు ప్రోత్సాహంతో దౌర్జన్యంగా వారిపై దాడి చేసి శారీరక చిత్ర హింసలు పెడితే, శాసనసభలో దానిపై మాట్లాడకూడదని అధికార పార్టీ విప్ జారీ చేస్తే, వెంటనే పార్టీకి రాజీనామా చేసి సొంతంగా సోషలిస్టు రాజకీయ పార్టీ పెట్టి రాజకీయాల్లో కొత్తవరవడిని తీసుకొచ్చి ప్రజల కోసం పోరాడిన మహానుభా వుడు ఇచ్చిన నివేదిక ప్రకారం ఈరోజు మనం హక్కులను అనుభవిస్తూ ఉన్నామని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీల నాయకులు పాటిబండ్ల ప్రసాద్, బాదావత్ నాగరాజు, తురక బిక్షం, మధ్యాహ్నపు వెంకన్న, అయూబ్, చల్ల మల్లయ్య, దేరంగుల రామారావు, మేకల లక్ష్మీనారాయణ, దుద్దుకూరి వెంకన్న, రాములు, శంకర్, ద్రస్రు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి సర్పంచ్ చీదురు శంకర్



**పర్వతగిరి,తరంగాలు (ఆగస్టు 25): తెలంగాణ** ప్రభుత్వం ప్రత్యేకంగా చేపడుతున్న వన మహోత్సవంలో భాగంగా మండల కేంద్రంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్వతగిరి గ్రామంలో రిజర్వాయర్ దగ్గర పోచమ్మ గుడి నుండి మత్తడి వరకు వెళ్లే రోడ్డుకు మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్, గ్రామ సర్పంచ్ చీదురు శంకర్, ఉప సర్పంచ్ చింతకుంట్ల అనిత పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడంతో పాటు, వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన,ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని అన్నారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని,నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ సుశీల్,ఈసీ రాజు,ఫారెస్ట్ అధికారి సతీష్, పంచాయతీ కార్యదర్శి రఘు,టెక్నికల్ అసిస్టెంట్ రాజేష్,ఫీల్డ్ అసిస్టెంట్ లింగమూర్తి,వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సాగునీటి కోసం ప్రత్యేక ఓటీల ఏర్పాటు

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి ఆగస్టు 25 తరంగాలు తుర్కపల్లి మండలం సంగ్య తండా పరిధిలో మల్లన్నసాగర్ 15వ, 16వ ప్యాకేజీలకు సంబంధించి కొండాపూర్ వద్ద కొండపోచమ్మ ప్రాజెక్టు నుంచి వచ్చే ప్రధాన కాల్వను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాల్వకు దిగువన ఉన్న గ్రామాలు, చెరువులు, ఆయకట్టు భూములకు సాగునీరు అందేలా ప్రత్యేక ఓటీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు సంబంధిత ఇరిగేషన్ అధికారులతో కలిసి కాల్వ ప్రాంతాన్ని పరిశీలించి, రైతులకు నీరు అందించడంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలగకుండా, అందుబాటులో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకుంటూ దిగువ ప్రాంతాలకు సాగునీరు అందించేలా ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, సాగునీటి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సాగునీటి వనరులను అభివృద్ధి చేసి, రైతుల పొలాలకు నీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.బస్వాపూర్ ప్రాజెక్టు తో పాటు, గంధమల్ల ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయితే దిగువ ప్రాంతాల్లోని వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు, ఆయా ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయని బీర్ల అయిలయ్య గారు పేర్కొన్నారు.అందుకు గాను బస్వాపూర్ భూ బాధితులకు నష్టపరిహారం, అదేవిధంగా గంధం వల్ల భూభాధితులకు నష్టపరిహారం పూర్తి స్థాయిలో అందజేసి ప్రారంభిస్తామని అన్నారుఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సహకారంతో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో కాల్వలకు ప్రత్యేక ఓటీలను ఏర్పాటు చేసి అనేక చెరువులను నీటితో నింపగలిగామని ఎమ్మెల్యే తెలిపారు.బస్వాపూర్ వైపు వెళ్లే కాల్వలో మరో రెండు ప్రత్యేక ఓటీలను ఏర్పాటు చేయడం ద్వారా సుమారు 70 నుంచి 80 చెరువులకు నీటిని అందించే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఓటీల ఏర్పాటు పూర్తయితే దిగువ ప్రాంతాల్లోని చెరువులు నిండడంతో భూగర్భ జలాలు పెరిగి, రైతులకు సాగునీటి లభ్యత మరింత మెరుగుపడుతుందని తెలిపారు.

ఇరిగేషన్ శాఖ అధికారులు, ఎస్ఈ, డీఈ, ఇతర సాంకేతిక సిబ్బంది సహకారంతో అవసరమైన ప్రాంతాలను గుర్తించి ఓటీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని బీర్ల అయిలయ్య గారు వెల్లడించారు.సాగునీటితో పాటు ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. షామీర్‌పేట్ మండలం ఘన్‌పూర్ వద్ద రూ. 210 కోట్లతో నిర్మిస్తున్న మిషన్ భగీరథ కాలువ పనులను తాజాగా పరిశీలించినట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయితే నియోజకవర్గంలోని ప్రజలకు ప్రతిరోజూ ఎక్కువ పరిమాణంలో తాగునీరు అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాంకేతిక ప్రమాణాలను పాటిస్తూ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కాల్వల ద్వారా సాధ్యమైనంత ఎక్కువ ప్రాంతాలకు నీటిని అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.రైతుల పొలాలకు సాగునీరు అందించడం, చెరువులను నింపడం, నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే తన ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారు తెలిపారు.

# ఫీజుల బకాయిలపై బీజేపీ రాజీలేని పోరాటం





- నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన డాక్టర్ వన్నాల వెంకట రమణ
- తక్షణమే రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్
- ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం 'బీజేపీ లడాయి

**హైదరాబాద్, ఆగస్టు 25, తరంగాలు :** విద్యార్థుల ఫీజుల బకాయిలు విడుదల చేసేవరకు బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ఆధ్వర్యంలో చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకట రమణ సంఘీభావం తెలిపారు. బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న "ఫీజుల బకాయి--బీజేపీ లడాయి" కార్యక్రమంలో మొదటి రోజు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొన్నారు. ఇంజనీరింగ్, ఫార్మసీ, డిగ్రీ తదితర కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో అవలంబిస్తున్న తీరుపై ఆయన విమర్శలు చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షకు రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ తదితరులు హాజరై సంఘీభావం తెలిపారు. మొదటి రోజు విద్యార్థులు, ప్రజలు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలివచ్చి నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు సంఘీభావంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, డాక్టర్ వన్నాల వెంకట రమణలు రాత్రి నిరాహార దీక్ష శిబిరంలోనే బస చేశారు.





## మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలో ఘనంగా వన మహోత్సవం

- ఏంపిడిఓ -వి. అద్వైత



**నర్సంపేట ప్రతినిధి, ఆగస్టు:25 (తరంగాలు)** ఖానాపురం మండలం లోని 21 గ్రామ పంచాయతీల పరిధిలో వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఏంపిడిఓ అద్వైత తెలిపారు. అశోక్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఏంపిడిఓ అద్వైత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో రైతువేదిక, కేజీబీవీ పాఠశాల, సైనిక్ స్కూల్ వద్ద విస్తృతంగా మొక్కలు నాటారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, పీఏసీఎస్ చైర్మన్ వల్లె శ్రీనివాస్ యాదవ్ ,ఏఎంసీ డైరెక్టర్ సారంగపాణి, ఉపసర్పంచ్ సారయ్య, మండల ప్రత్యేక అధికారి, డీటీడీఓ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ వి. అద్వైత, డీఎల్‌పీఓ రాజీవ్, ఎంపీఓ ఎ. సునీల్ కుమార్ రాజ్ , కార్యదర్శి జనార్దన్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ అరుణ, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అద్వైత మాట్లాడుతూ, మండలంలో పచ్చదనాన్ని పెంపొందించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడటం, ఎల్‌నినో వంటి సహజ వాతావరణ విపత్తుల ప్రభావాన్ని తగ్గించ డంలో భాగంగా వన మహోత్సవాన్ని విస్తృతంగా నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను సంబంధిత విద్యార్థులకు అప్పగించి, మొక్కల పెరుగుదలపై నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకుంటు న్నట్లు పేర్కొన్నారు. అలాగే అవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కలకు వాచ్ అండ్ వార్డ్ ఏర్పాటు చేసి సంరక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఖానాపురం మండలంలోని మొత్తం 21గ్రామపంచాయతీలలోనూ వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులను భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని ఎంపీడీఓ పిలుపు నిచ్చారు.


## మొక్కలు నాటిన సర్పంచ్ పులి సమ్మయ్య



**జఫర్గడ్ ప్రతినిధి,ఆగస్టు 26,( తరంగాలు):** కలెక్టర్ ఆదేశాల మేరకు మండలం లోని తిమ్మాపూర్ గ్రామ పంచాయతి పరిధిలో మాస్ ప్లాంటేషన్ సర్పంచ్ పులి సమ్మయ్య చేతుల మీదుగ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతి కారదర్శి, సర్పంచ్ ఉప సర్పంచ్,ఫిల్డ్ అసిస్టెంట్ ,వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా ప్రజలకు మిలాద్ - ఉన్-నబీ పర్వదిన శుభాకాంక్షలు

- ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి, సోదరభావం ప్రతి ఒక్కరి జీవితంలో వెల్లివిరియాలి
- డిసిసి అధ్యక్షుడు అయూబ్



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 25,తరంగాలు :** మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా ప్రజలకు, ముస్లిం సోదరులకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మిలాద్ –ఉన్ – నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి, కరుణ, సోదరభావం, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆయన కోరారు. కుల, మత భేదాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా, సోదరభావంతో జీవించాలని ఆకాంక్షించారు. కులమత సామరస్యం, శాంతి, పరస్పర గౌరవం కోసం ప్రవక్త మహమ్మద్ అందించిన సందేశాలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని అయూబ్ పేర్కొన్నారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినం ప్రజల జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు నింపాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఆకాంక్షించారు....

## వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన సర్పంచ్ సుభాష్

**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 25,(తరంగాలు):** షాపెల్లి గ్రామంలో మన మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటిన సర్పంచ్ తలపెల్లి సుభాష్ చంద్రబోస్. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి చలపతి, వార్డు సభ్యులు, మహిళలు, పాల్గొనడం జరిగింది



## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి దేవేంద్ర మల్లారెడ్డి



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 25,(తరంగాలు):** మండలంలోని కునూర్ గ్రామం పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి. పచ్చదనం పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడాలి. మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు. వన మహోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ స్కూల్ సమీపంలోని ఆవరణలో గ్రామ సర్పంచ్ కాటం దేవేంద్ర మల్లారెడ్డి, కార్యదర్శి, వార్డు సభ్యులు, స్కూల్ హెడ్ మాస్టర్, ఫీల్డ్ అసిస్టెంట్, స్కూల్ పిల్లలు, గ్రామస్థులు తదితరులు కలిసి మొక్కలు నాటారు పర్యావరణ పరిరక్షణలో మొక్కలు, అడవులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయయి పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతోపాటు వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు పచ్చదనాన్ని విస్తరించాల్సిన అవసరం ఉంది. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతిని పరిరక్షించే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలి.

## రఘునాథపల్లె గ్రామ పంచాయతీ ఆవరణంలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 25,(తరంగాలు):** ?గ్రామ పంచాయతీ అభివృద్ధి పర్యావరణ పరిరక్షణలో భాగంగా రఘునాథపల్లె పంచాయతీ ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ ఎడ్ల వెంకటయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాన్ని హరితమయం చేయడం మరియు పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.?పాల్గొన్న ముఖ్య నాయకులు అధికారులు?ఉప సర్పంచ్?గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్?వార్డు మెంబర్లు?పంచాయతీ కార్యదర్శి ?ఉపాధి హామీ పథకం సిబ్బంది కూలీలు.?ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది,ఉపాధి హామీ కూలీలు,కలిసి మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకుంటామని తెలిపారు. గ్రామాభివృద్ధికి గ్రామస్తులందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు.

## బండౌతపురం గ్రామంలో వన మహోత్సవం



**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 25,(తరంగాలు):** మండలం లోని బండౌతపురం గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ బత్తిని దశరథం ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యంగా ఎల్నీనో ప్రభావం వల్ల వర్షాలు పడకపోతున్నందున ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని, మొక్కలు నాటడం వల్ల మన పర్యావరణానికి ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి, స్వచ్ఛమైన గాలి, మానసిక ప్రశాంతత, కాలుష్య నిర్వహణ, చల్లదనం చెట్లు నీడనిస్తూ పరిసరాల ఉష్ణోగ్రతను తగ్గిస్తాయి, అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకన్న , మండల స్పెషల్ ఆఫీసర్ వర్ధన్నపేట ఎంపిడిఓ వెంకటరమణ , మండల పంచాయతీ అధికారి జుమ్మిలాల్ నాయక్ , ఉప సర్పంచ్ మంద సుకన్య అమరేందర్ , గ్రామ కార్యదర్శి జె సురేష్, వార్డు సభ్యులు వంశీ,మస్తాన్, విజయ్, నిర్మల, కళ్యాణి, రజిత,ఫీల్డ్ అసిస్టెంట్ మంద లావణ్య, సిఏలు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామంలోని పార్టీ నాయకులు, స్త్రీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల ఆగస్టు 15 నాడు ఉత్తమపంచాయతీ కార్యదర్శి గాఅవార్డు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి జె.సురేష్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఘనంగా సన్మానించడం జరిగింది.



THARANGALU DAILY NEWS
బుధవారం, 26 ఆగస్టు , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్
- పలు ఆలయ కమిటీల సభ్యులు, వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కూన శ్రీశైలం గౌడ్‌తో మర్యాదపూర్వక భేటీ

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 25,తరంగాలు** : కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను మంగళవారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో పలు ఆలయ కమిటీల సభ్యులు, వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ ఆలయ కమిటీల సభ్యులు తమ కుటుంబాల్లో నిర్వహించనున్న వివాహ వేడుకలు, ఇతర శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను మాజీ ఎమ్మెల్యేకు అందజేసి, కార్యక్రమాలకు హాజరై ఆశీర్వదించాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తమ ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను సావధానంగా విన్న ఆయన, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆయకట్టు వరకు సాగునీటిని అందించాలి

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 25,తరంగాలు** : ప్రతీ ఆయకట్టు వరకు సాగునీటిని అందించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మంత్రులకు విజ్ఞప్తి చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రతి ఆయకట్టు వరకు సాగునీటి నీటిని విడుదల చేయాలని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,సీతక్క ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలంగాణ ప్రభుత్వ నీటిపారుదల (ఇరిగేషన్) శాఖ ప్రధాన కార్యాలయంలో సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని రైతులకు ఎల్ నినో ప్రభావం నుండి వ్యవసాయాన్ని కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు లేదా ప్రత్యామ్నాయ పంటల గురించి చర్చించారు. ఆరుతడి పంటలు వేసిన ప్రతి రైతుకు సాగునీటిని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలి





- వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి

వర్ధన్నపేట, ఆగస్టు 25:మొక్కలు నాటడమే కాదు.. వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ.. చెట్లను పెంచడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. వన మహోత్సవాన్ని కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా, మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, స్వచ్ఛంద సంస్థలు వన మహోత్సవంలో భాగస్వాములు కావాలని కోరారు. చెట్లు మన జీవనానికి ఎంతో అవసరమని, అవి ఆక్సిజన్, నీడ, పండ్లు, ఔషధాలు అందించడంతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడతాయని పేర్కొన్నారు. చెట్ల పెంపకంతో వర్షపాతం మెరుగుపడటం, నేల కోత తగ్గడం, పక్షులు, జంతువులకు ఆవాసాలు లభించడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి –రాజేందర్ , మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ కమ్మం కృష్ణ, వార్డు కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్, మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్ , నాయకులు సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, నేతావత్ రాజేందర్, ఎం.డి. అప్సర్, తిరుపెల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ డిస్ట్రిక్ట్ చెస్ పోటీల్లో కాకతీయ స్కూల్ విద్యార్థి ఉమేష్ చంద్ర ప్రతిభ

**విద్యార్థినిని అభినందించిన కాకతీయ స్కూల్ యాజమాన్యం**



వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 25,తరంగాలు : పర్వతగిరి మండలం కల్లెడ ఆర్డీఎఫ్ స్కూల్ లో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ చెస్ కాంపిటీషన్‌లో ఇల్లంద కాకతీయ స్కూల్ విద్యార్థి పోశాల ఉమేష్ చంద్ర ప్రతిభ కనబరిచాడు. పోశాల సురేష్ కుమారుడైన ఉమేష్ చంద్ర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని ఆరు రౌండ్లలో మూడు రౌండ్లలో విజయం సాధించాడు. దీంతో నిర్వాహకులు ఆయనకు సర్టిఫికెట్ అందజేశారు.

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గొడిశాల శ్రీనివాసులు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, ఇతర పోటీ రంగాల్లోనూ ప్రావీణ్యం సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పోటీతత్వం పెంపొందుతాయని తెలిపారు. చెస్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఉమేష్ చంద్రను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

# పెండింగ్ భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ సమస్యలను పరిష్కరించాలి

- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ కోసం ప్రభుత్వం భారీగా నిధులు
- ప్రాజెక్టుల పూర్తికి భూసేకరణ, ఆర్ అండ్ ఆర్, అటవీ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇరిగేషన్ ప్రాజెక్టుల పెండింగ్ సమస్యలపై సమీక్షించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి







**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 25,తరంగాలు** : రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం -- పునరావాస పునరుద్ధరణ (ఆర్ అండ్ ఆర్), అటవీ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తి చేసి, నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న ఆర్‌అండ్‌ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. భూసేకరణను చీఫ్ ఇంజినీర్లు ఒక సవాల్‌గా తీసుకుని యుద్ధప్రాతిపదికన పనిచేయాలని మంత్రి సూచించారు. రెవెన్యూ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయడంతో పాటు పెండింగ్ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరిన నిధులు అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన చేరేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూమిని సకాలంలో సేకరించాలని మంంరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ సమస్యల్లో ఎలాంటి అవరోధాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, అవసరమైన అంశాలను తన దృష్టికి నేరుగా తీసుకొని రావాలని కలెక్టర్లకు మంత్రి తెలిపారు. కలెక్టర్లు నీటిపారుదల శాఖ కార్యదర్శితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రెవిన్యూ జి సంధ్యారాణి, వరంగల్‌ఆర్డీవో సుమ,నర్సంపేట ఉమారాణి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ల్యాబర్తి జెడ్పీహెచ్‌ఎస్‌కు రూ.50 వేల విలువైన కంప్యూటర్ అందజేత

**ఇన్ఫోసిస్ అంతర్జాతీయ సంస్థ సహకారంతో పంపిణి**



వర్ధన్నపేట ప్రతినిధి , ఆగస్టు 25, తరంగాలు : వర్ధన్నపేట మండలం ల్యాబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇన్ఫోసిస్ అంతర్జాతీయ సంస్థ సహకారంతో సుమారు రూ.50 వేల విలువైన కంప్యూటర్‌ను దాతలు అందజేశారు. రాపాక స్వాతి, నాగరాజు వారి మిత్రులు కరిమెల వెంకటేశ్వరరావు ద్వారా ఈ కంప్యూటర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లింగం శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కరిమెల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, నేటి సాంకేతిక యుగంలో కంప్యూటర్ విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో పాఠశాలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఆయన అభినందించారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కరిమెల వెంకటేశ్వరరావు మిత్రులు సంపత్‌రావు, సుదర్శన్‌రెడ్డి, సంపత్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి






**రాష్ట్ర అటవీ,పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**వరంగల్ ప్రతినిధి , ఆగస్టు 25, తరంగాలు** : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని, నాటిన ప్రతి మొక్కను రక్షించాలాని, ఇందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ప్రతి ఇంటా మొక్కలు నాటి పెంచడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆమె అన్నారు.వరంగల్ నగరంలోని రంగసాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,జిల్లా ఫారెస్ట్ అధికారి నిఖిత,గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాశ్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించి, వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా వన మహోత్సవ కార్యక్రమం కొంత ఆలస్యమైందన్నారు. ఒక్క రోజులోనే 10 శాతం మొక్కలు నాటేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు.ప్రతి ఇంటిలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు.సకాలంలో వర్షాలు కురవకపోవడానికి సరైన వృక్ష సంపద లేకపోవడం కూడా ఒక ప్రధాన కారణమని మంత్రి పేర్కొన్నారు.వృక్షాలు మానవ మనుగడకు ఎంతో దోహదపడతాయని, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు చెట్లు అత్యంత అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచి సంరక్షించాలనే కృతనిశ్చయంతో ముందుకు సాగాలని సూచించారు.పుట్టినరోజులు, వివాహాలు, ఇతర శుభకార్యాల సందర్భంగా మొక్కలు నాటే సంప్రదాయాన్ని అలవాటు చేసుకోవాలని మంత్రి కోరారు.మొక్కలను నాటడం తో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు.చెట్లను నరకకుండా కాపాడాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 25 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, ఇప్పటివరకు సుమారు 13 లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీసీఎఫ్ భీమా నాయక్ మాట్లాడుతూ వృక్ష సంపద సమృద్ధిగా ఉంటే వాతావరణ మార్పుల ప్రభావం తగ్గి, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా తీర్చిదింహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్, వివిధ శాఖల అధికారులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నీట్--పీజీ పరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి



**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలి**

ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్--పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వర్షాభావ పరిస్థితులు, నీట్--పీజీ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధి తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ అంకిత్ అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి ఈ

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్--పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు.

రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17,627 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు.పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటలకు ముగుస్తుందని, అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్యం, విద్యుత్, జనరేటర్ బ్యాకప్, వెలుతురు, వెంటిలేషన్ తదితర మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సీఎస్ తెలిపారు. అభ్యర్థుల గుర్తింపు, తనిఖీలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు, ఏఐ గ్లాసెస్, స్పై కెమెరాలు తదితర నిషేధిత వస్తువులను అనుమతించరాదని ఆదేశించారు. ప్రశ్నాపత్రాల భద్రత, గోప్యతకు పూర్తి రక్షణ కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని, ప్రతి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఆధ్యాత్మిక, చారిత్రక, వారసత్వ, ఎకో టూరిజం, హస్తకళలు, జల పర్యాటక ప్రాంతాలను గుర్తించి వాటిని అనుసంధానిస్తూ పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, శుభ్రత, సూచిక బోర్డులు, ఇతర సందర్శకుల సౌకర్యాలను మెరుగుపరచాలని సీఎస్ ఆదేశించారు. ప్రతి ప్రత్యేక పర్యాటక ప్రాంతానికి స్పష్టమైన అభివృద్ధి కార్యాచరణ, బాధ్యతలు, కాలపరిమితి రూపొందించి పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. స్థానిక కళలు, హస్తకళలు, స్థానిక ఆహారం, సంస్కృతికి ప్రాధాన్యతనిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, హోమ్‌స్టేలు, స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించాలని తెలిపారు.తెలంగాణ సంస్కృతి, కళలు, హస్తకళలు, చారిత్రక వారసత్వం, స్థానిక ఆహారం, పండుగలు, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా బ్రాండ్ తెలంగాణ'కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సీఎస్ తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 22 శాతం లోటు వర్షపాతం నమోదైందని, సెప్టెంబర్ చివరి వరకు పెద్దగా వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ నిపుణులు సూచించినట్లు సీఎస్ తెలిపారు.ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.20 కోట్ల ఎకరాల్లో పంటల సాగు జరిగిందని, గత వానాకాలంలో సుమారు 1.38 కోట్ల ఎకరాల్లో సాగు జరిగినట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు, సాగునీరు, తాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.జిల్లా లో నర్సంపేట బిట్స్ కాలేజీలో సెంటర్ లో 132 మంది అభ్యర్థులకు పరీక్ష రాయనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రానికి నిబంధనల మేరకు సంబంధిత శాఖల అధికారులను సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో

డిఆర్వో విజయ ఈ, జిల్లా స్పోర్ట్ మరియు ఇంచార్జ్ పర్యాటక శాఖ అధికారి అనిల్, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నరసింహ మూర్తి ,ఆర్టీసీ ఆర్ ఎం అర్పిత తదితరులు పాల్గొన్నారు.




## కాజీపేట నూతన బస్‌స్టాండ్‌కు భూమి మార్పిడి ప్రక్రియ వేగవంతం చేయాలి



**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**

హైదరాబాద్, ఆగస్టు 25,తరంగాలు : కాజీపేట నూతన బస్‌స్టాండ్ నిర్మాణానికి అవసరమైన భూమి మార్పిడి ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిశారు. హైదరాబాద్‌లోని మంత్రి క్వార్టర్స్‌లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.కాజీపేట సిగ్నల్ జంక్షన్ వద్ద దక్షిణ మధ్య రైల్వేకు చెందిన భూమిని రాష్ట్ర ప్రభుత్వ భూమితో సమాన భూ విలువ ప్రాతిపదికన మార్పిడి చేసేందుకు రైల్వే ప్రతిపాదించిన విషయాన్ని మంత్రి దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు.ఈ మేరకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించి, రైల్వేతో ప్రతిపాదిత భూముల మార్పిడికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కోరారు. ప్రభుత్వ భూమి లభ్యత, అనుకూలతను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు.

కాజీపేట నూతన బస్‌స్టాండ్ నిర్మాణం పూర్తయితే కాజీపేటతో పాటు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం రైల్వే, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో భూమి మార్పిడి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, నిర్మాణ పనులకు మార్గం సుగమం చేయాలని కోరారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాజీపేట నూతన బస్‌స్టాండ్ నిర్మాణ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఎంపీ డా. కడియం కావ్య కోరారు.

## జీవో 97ను తక్షణమే రద్దు చేయాలి

- **శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలి..**
- **పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి**

**ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**





హనుమకొండ ప్రతినిధి , ఆగస్టు 25, తరంగాలు : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన శక్తి పాలసీలో సాంకేతిక విద్యను విలీనం చేస్తూ జారీ చేసిన జీవో నంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓ గౌరీ శంకర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ.. సాంకేతిక విద్యా వ్యవస్థను శక్తి పాలసీలో విలీనం చేసి ఐటీఐలతో అనుసంధానం చేయడం వల్ల పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ కళాశాలల స్వయం ప్రతిపత్తిని కాపాడాల్సిన ప్రభుత్వం, వాటిని కేవలం మార్కెట్ అవసరాలకు అనుగుణంగా చౌక కార్మిక శక్తిని తయారు చేసే కేంద్రాలుగా మార్చేందుకు ప్రయత్నించడం సరికాదన్నారు.విద్యార్థులు, అధ్యాపకులు, విద్యావేత్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా తీసుకొచ్చిన జీవో 97ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి (ఎస్‌బీటెట్)ను స్వతంత్రంగా కొనసాగించాలని కోరారు.

అలాగే రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన సర్టిఫికెట్లు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కళాశాలల యాజమాన్యాలు ఫీజులు చెల్లించిన తర్వాతే సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పడం వల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేసి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థులను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని గడ్డం నాగార్జున హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గడ్డం రామ్‌చరణ్, దినేష్, రాజు, విష్ణు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాప్ యజమానులు సమయపాలన పాటించాలి



**గోపాలపురం కంటెస్టెడ్ కార్పొరేటర్ రావుల వెంకట రమేష్ గౌడ్**

హన్మకొండ ప్రతినిధి, ఆగస్టు 25,తరంగాలు : మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి సరఫరా నేపథ్యంలో రేషన్ డీలర్లు ఇష్టారీతిన వ్యవహరించడం సరికాదని, సమయపాలన పాటించాలని గోపాలపురం కంటెస్టెడ్ కార్పొరేటర్ రావుల వెంకట రమేష్ గౌడ్ రేషన్ డీలర్లకు విజ్ఞప్తి చేశారు.టోకెన్ పద్ధతి ,నో స్టాక్ బోర్డు, సర్వర్ సమస్యలతో ప్రజలు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు సర్వర్ సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను కోరారు రేషన్ షాప్ యజమానులు సమయపాలన పాటించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు ప్రజలు రేషన్ షాప్ యజమానులకు సహకరించాలని వెంకట రమేష్ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.